ప్రజా సంక్షేమమే ఊపిరిగా జగన్ పాలన

మాజీ డిప్యూటీ సీఎం, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ఊపిరిగా ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం మండలం లోని యారబాడు గ్రామంలో 99వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కృష్ణదాస్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు ప్రజానీకానికి అంద జేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, ఎంపిటిసి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగునికి పింఛను మంజూరు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం జీయన్నపేట పంచాయతీ తర్లిబొడ్డపాడుగ్రామానికి చెందిన చల్ల బారికివాడు కుమారుడు చల్ల గోవింద పుట్టుకతో మానసిక వికలాంగుడు అతనికి సచివాలయంలో కొన్ని సాంకేతిక కారణాలు వల్ల నమోదు కాకపోవడంతో ఇప్పటివరకు పింఛను మంజూరు కాలేదు. దీంతో స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళిధర్ ఈ విషయం ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్‌కు తెలియజేయటంతో ఆయన వెంటనే స్పందించి సీఎంఓ కార్యాలయంకు వెళ్ళి దగ్గరుండి పింఛను మంజూరు చేశారు. దీంతో గోవిందకు సచివాలయ అధికారులు, వాలంటీరు బుధవారం పీఏసీఎస్ అధ్యక్షుడు మురళిధర్, ఉప సర్పంచ్ బలగ సూర్యరావుల ఆద్వర్యంలో పింఛను డబ్బులు అందజేశారు. కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నసాన సర్పంచ్ ప్రతినిధి బొనెల యల్లయ్య, కోట నర్సింహమూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎన్.ఎస్.ఎస్ కార్యకర్తలు

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరులోగల శ్రీవెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా బుధవారం మొక్కల నాటారు. ఈ మొక్కలను కొత్తూరులోనున్న ఆధ్యాత్మిక సంస్థ ఓం శాంతి వారు ఇచ్చిన మొక్కలను కళాశాల కరస్పాండెంట్ గెదల సుధారాణి, ప్రిన్సిపాల్ గెదల క్రిష్ణారావులు ఈ మొక్కలునాటే కార్యక్రమాన్ని తమ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుధారాణి మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మన పని అయిపోయిందని అనుకోకుండా వాటికి నీరు పోసి రక్షణ వలయం కట్టి వాటి సంరక్షణకు శ్రద్ధ తీసుకోవాలని అప్పుడే మొక్కలు నాటే లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో జి.మహేష్, జి.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు మండలంలోని కరవంచ పంచాయితీ పరిధి మట్టవానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆయనతో పాటు ఎంపీపీ వాన గోపి ఉన్నారు.

విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్ తప్పదు

- ఒక్కో టెక్నికల్ అసిస్టెంట్ 2000 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి
- డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మండలాల పరిధిలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై సస్పెన్షన్కు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సిఫారసు చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంపీడీఓలకు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పిడి మాట్లాడుతూ, లక్ష్యాల సాధనలో వెనుకబడితే సహించేది లేదని, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి పనులకు కూలీలు అధిక సంఖ్యలో వచ్చే విధంగా ఎంపీడీవోలు చొరవ చూపించాలని కోరారు. ప్రతి పంచాయతీ పరిధిలో 300 నుండి 400 మంది కూలీలు ఉపాధి హామీ పనులకు వచ్చే విధంగా లక్ష్యాలను నిర్దేశించడంతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు అందరూ తమ పరిధిలోని క్లస్టర్లో 2000 మంది వేతనదారులతో పనులు చేయించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో సగటు వేతనం రూ. 250 కి తగ్గితే సహించేది లేదన్నారు. కూలీల హాజరును ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా మాత్రమే అప్లోడ్ చేయాలని అన్నారు. ముందుగా వర్క్ డిమాండ్ ఇచ్చిన కూలీలు మాత్రమే పనులకు వచ్చే విధంగా చూడాలన్నారు. 75 శాతం జాబ్ కార్డు ఉన్న కుటుంబాలకు వంద పని దినాలు ఉపాధిని కల్పించాలని ఆదేశించారు. ప్లాంటేషన్ పనుల సంబంధించి ప్రత్యేకమైన శ్రద్ధను చూపించాలని, పంచాయతీ స్థాయిలో ఎన్ని మొక్కలు నాటారు రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. జిల్లా పరిషత్తు సీఈవో ఆర్ వెంకట్రామన్ మాట్లాడుతూ ఎంపీడీవోలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పూర్తిస్థాయి సమన్వయంతో విధులు నిర్వహించాలని కోరారు. జిల్లా కార్యాలయం నుంచి వచ్చిన ప్రతి సమాచారాన్ని ఏపీవోలు ఎంపీడీవోల దృష్టికి తీసుకుని వెళ్లాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం మరింత వేగవంతంగా ముందుకు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. విజిలెన్స్ అధికారి బి.లవరాజు మాట్లాడుతూ సామాజిక తనిఖీ రికవరీలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో మండల స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసి రికవరీ వేగవంతం చేయాలని సూచించారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించిన నేపథ్యంలో ప్రకవరీలకు సహకరించని సిబ్బందిపట్ల చర్యలు తీసుకుంటా మన్నారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రాప్తికి స్పందించని వారి పట్ల చర్యలకు సిద్ధమవుతా మని హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్యక్రమ అధికారి కె.వి అప్పలనాయుడు, ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, ఏపీడీలు మురళీకృష్ణ, శైలజ, లోకేష్, హరిత, జయరాం, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : వార్షిక క్యాలెండర్‌ను రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ఎంతో విలువలతో కూడిన పత్రిక అని అన్నారు.మీడియా ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని, ప్రజలను చైతన్యం చేసే దిశగా ఉండాలన్నారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో మండల వైసీపీ నాయుకులు, కార్యకార్తలు కిలారి వెంకటరమణ,బుక్క చంద్రరరావు, బుక్క శ్రీనివాసరావు, అర్జునరావు, గెదేల లీలాద్రి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతులమీదుగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కేంద్రంలో వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గోగుల వరప్రసాద్‌నాయుడు, సతీమణి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగుల మాధవి ఆధ్వర్యంలో దివంగత మాజీ ఎంపీపీ గోగుల చల్లం నాయుడు జ్ఞాపకార్థంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతులమీదుగా బుదవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో మన్యం జిల్లా, శ్రీకాకుళం జిల్లా, ఒరిస్సా జిల్లా, చుట్టుపక్కల నుండి క్రీడాకారులు చాలా ఉత్సాహంతో సుమారుగా 95 జట్లు పోటీకి సిద్ధమైన పాల్గొన్నారు.రెండు క్రీడా మైదానంలో అనగా గవర్నమెంట్ హై స్కూల్, మరియు కొత్తూరు బీసీ హాస్టల్ వెనుక గ్రౌండ్ లో రోజుకి ఒక్కొక్క గ్రౌండులో 6 మ్యాచ్‌లు చొప్పున జరుగనున్నాయి. ఈ టోర్నమెంట్లో గెలుపొందినవారికి ప్రథమ బహుమతి 33, వేలు రూపాయలు, ద్వితీయ బహుమతి 20వేలు రూపాయలు, తృతీయ బహుమతి 15 వేలు రూపాయలు షీల్డ్ కప్ మరియు బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్ మెన్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్,షీల్డ్ అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపి మండల నాయకులు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మెన్ తోట నంద కుమార్, పదాల లక్ష్మణరావు, గండివలస అనందు, వడమ శ్రీను, చింతాడు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: కోవిడ్ సమయంలో విధి నిర్వహణలో భాగంగా కరోనా వైరస్ బారినపడి మరణించన కుటుంబాలకు మ్యాన్ కైండ్ పార్మ సంస్థ వారు మానవతా దృక్పథంతో ఆర్థిక చేయూత అందివ్వాలనే ముఖ్య ఉద్దేశంతో అందిస్తున్న మూడు లక్షల రూపాయల నగదు చెక్కును శ్రీకాకుళం జిల్లాలో కోవిడ్ సమయంలో మృతిచెందిన హెూమ్‌గార్డు జి మహేష్‌రావు సతీమణి శైలజకు నగదు చెక్కును ఎస్పీ జి ఆర్ రాధిక బుధవారం జిల్లా పోలసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కోవిడ్ మొదటి, రెండవ దశలో ఫ్రెంట్ లైన్ వారియర్స్ గా ముందు వరసలో ఉండి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మృతి చెందిన పోలీసు కుటుంబాలకు అండగా నిలవాలని మ్యాన్ కైండ్ ఫార్మా సంస్థ వారు అందిస్తున్న నగదు సహాయం ఎంతకు ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ కొనియాడారు. గతంలో కూడా కొంతమందికి ఈ సంస్థ అందించిన నగదును అందజేశామని తెలిపారు.బాధిత పోలీస్ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, ఏ.ఓ.శివా రామ రాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భారీగా పీడీఫ్ బియ్యం పట్టివేత... అదుపులో 9మంది నిందితులు

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరు మండలం మాతల వంశధార వంతెన వద్ద బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలో భారీగా ప్రజా పంపిణీకి చెందిన 165 పీడీఫ్ బియ్యంను పట్టుకున్నారు. కొత్తూరు నుండి మూడు ఆటోలు, ఒక వ్యాన్‌లో కలిసి 165 పీడీఫ్ బియ్యం బస్తాలు (50కేజీలు) దొంగ చాటుగా ఒడిస్సాకు తరలిస్తుండగా విజిలెన్స్ అధికారులు తనిఖీలు జరపగా ఈ అక్రమ వ్యవహారం బైటపడింది. ఈ అక్రమ తరలింపునకు సంబంధించి 9 మందిని విజిలేన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పట్టు బడిన పీడీఫ్ బియ్యం ను వాహనాలు తో కొత్తూరు సివిల్ సప్లేస్ గోడౌన్ కు విజిలెన్స్ అధికారులు తరలించారు ఈ తనిఖీ లో విజిలెన్స్ సిఐ సింహాచలం, అప్పలనాయుడు, కొత్తూరు సివిల్ సప్లైస్ డిటి రవి, కానిస్టేబుల్‌లు అప్పన్న, రామ్మోహన్, ఉమామహేశ్వరరావు, ఈశ్వర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా లీగ్‌లో సిక్కోలు క్రీడాకారులు ప్రతిభ

అభినందించిన మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రాష్ట్రస్థాయి యోగాలీగ్లో సిక్కోలు క్రీడాకారులు ప్రతిభావంతులుగా నిలవడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి నలుగురు క్రీడాకారులు వివిధ కేటగిరీలలో రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందడం జిల్లాకు గర్వకారణమన్నారు. రాష్ట్రస్థాయి యోగా లీగ్ లో వేర్వేరు కేటగిరీలలో ప్రథమస్థానంలో ముగ్గురు (టి.మనీషా, కె.లోచన, డి.జైప్రకాష్), నాలుగోస్థానంలో జె. రసాగన్య రాజహంస, ఐదో స్థానంలో ఐ.మౌనిక నిలవడం ద్వారా సిక్కోలులో యోగాభ్యాసం మెరుగైన రీతిలో ఉందని ధర్మాన పేర్కొన్నారు. అన్ని వయసుల వారికి యోగాలో శిక్షణ ఇచ్చేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లాస్థాయిలో యోగామీట్ నిర్వహణకు, రాష్ట్రస్థాయి పోటీలకు హాజరైన క్రీడాకారులకు సహాయసహకారాలందించిన కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు, చౌదరిసతీష్, నూర శ్రీనివాసరావులను ధర్మాన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు మురళీకృష్ణ, కొంక్యాన ట్రస్టు చైర్మన్ మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్, క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ మెడల్స్, సర్టిఫికెట్లు విజేతలకు అందజేశారు. కేంద్రమాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి క్రీడాకారులను అభినందించారు.

అగ్నిఅస్త్రం కషాయం పంటలకు మేలు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: కూరగాయల సాగులో అగ్నిఅస్త్రం మేలు చేస్తుందని, ప్రకృతి వ్యవసాయం సబ్ డివిజన్ యాంకర్ ధనుంజయ అన్నారు. బుధవారం మెళియాపుట్టి మండలంలోని సంతలక్ష్మీపురం క్లస్టర్లోని గొప్పిలిలో నరహరి అనే రైతు వంగతోటలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ నిర్వహించారు. కాండం తొలచు పురుగు నివారణకు అగ్నిఅస్త్రం కషాయాన్ని వాడాలన్నరు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యదాయకమన్నారు. అదేవిధంగా అగ్నిఅస్త్రం తయారీకి అవసరమైన ముడిసరుకు, తయారీ విధానాన్ని తెలియజేశారు. అతి తక్కువ ఖర్చుతో అగ్నిఅస్త్రం తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఆయనతో పాటు పలువు రైతులు, ప్రజలు తదితరులున్నారు.

మూలాలు మర్చిపోకూడదు

సిక్కోలు జానపద కళాజాతరలో మంత్రి సీదిరి

విశాలాంధ్ర-పలాస: సమాజంలో అసమానతలు తగ్గించడం కోసం పీడత ప్రజలు ఆర్థిక సమానత్వం సాధించడం కోసం తద్వారా సమాజంలో సమానత్వం సిద్ధించడం కోసం కొంతమంది కలం పట్టారని, కొంతమంది తుపాకీలు పట్టారని, మరో కొంత మంది ఒక చేతితో కలం పట్టి మరో చేతితో కత్తి పట్టినటువంటి యోధాను యోధులు ఉన్నటువంటి మన ప్రాంతంలో పుట్టి పెరగడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సిక్కోలు జానపద కళాజాతరలో భాగంగా బుధవారం మండలం చిన్ననీలావతి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఏ స్థాయిలో ఉన్నప్పటికీ మన మూలాలు, స్నేహితులు, మన ప్రాంతాన్ని మర్చిపోకూడదనే ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని, తనకు పెద్దఎత్తున స్వాగతం పలికిన చిన్ననీలావతి గ్రామస్తులకు ధన్యవాధాలు తెలియజేశారు. ప్రతి ఏడాది సంక్రాంతి ముందు కళా జాతర వంటి కార్యక్రమాలు కొనసాగించడం హర్షనీయమని అన్నారు. మరుగన పడిపోతున్న కళలను భావి తరాలకు తెలియజేసే ప్రయత్నం చేయడం ఎంతో ఆనందమన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ రాజ్యాంగంలో ఉన్న హక్కులు, విధులు, జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయని కళ్ల ముందు చూపించి ప్రజల హక్కులను తెలియజేయడం యువతకు స్ఫూర్తిదాయమని అన్నారు. శ్రీకాకుళం గొప్పదనాన్ని పాటల రూపంలో ఆలపించిన దివంగత ప్రజా గాయకుడు వంగపండు ప్రసాద్ కుమార్తె ఉషా గానం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమానికి తెర వెనుక తెర ముందు సహాయ సహకారాలు అందించడం తన భాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన సంఘ సభ్యులను అభినందించారు. అనంతరం ప్రజాగాయకుడు గద్దర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మందస, పలాస ఎంపిపిలు డొక్కరి దానయ్య, ఉంగ ప్రవీణ, వజ్రపుకొత్తూరు ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, రాష్ట్ర సాంస్కృతిక సమితి చైర్మన్ వంగపండు ఉషా, రఘు, జానికిరావు, తెలంగాణ గాయకుడు ఏపూరి.సోమన్న, బుల్లెట్‌బండి రమణతో పాటు అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చు

- టోల్ ఫ్రీ నంబరు 1967
- జేసీ నవీన్

విశాలాంధ్ర-అరసవల్లి : పౌరసరఫరాలకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్నా రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి సమస్యలను వివరించవచ్చని జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ తెలిపారు. టోల్ ఫ్రీ నంబరు 1967కు ఫోన్ చేయాలన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ దాన్యం కొనుగోళు ,, లీగల్ మెట్రాలజీ, కన్స్యూమర్ ప్రొటెక్షన్, తదితర సమస్యలపై ఫోన్‌ద్వారా పిర్యాదు చేయవచ్చున్నారు. అవకాశాన్ని వినియోగించు కుని సమస్యలుంటే తెలిపి పరిష్కారం పొందాలన్నారు.

ఆల్ ఇండియా అంతర్వర్సిటీ అథ్లెటిక్ పోటీలకు ఇద్దరు ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషనల్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చెన్నై ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు జరుగుతున్న సౌత్ వెస్ట్ అంతర్వర్సిటీ ఛాంపియన్షిప్ పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరఫున పాల్గొన్న ఇద్దరు క్రీడాకారులు ఆల్ ఇండియా అంతర్వర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో అంబేద్కర్ వర్సిటీ తరఫున 20 కిలోమీటర్ల నడక విభాగంలో బడాకుల గౌరీ శంకర్, ఎస్ బి ఎస్ వై ఎం డిగ్రీ కళాశాల (కాశీబుగ్గ), పదవ స్థానంలో లాంగ్ జంప్ విభాగంలో బొడ్డేపల్లి దుర్గ శ్రీ శివాని డిగ్రీ కళాశాల (శ్రీకాకుళం) 10వ స్థానంలో నిలిచి ఆల్ ఇండియా అంతర్వర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ ఇద్దరు క్రీడాకారులు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చెన్నైలో ఫిబ్రవరి 23,24,25 తేదీలలో నిర్వహించనున్న ఆల్ ఇండియా అంతర్వర్సిటీ పోటీల్లో పాల్గొననున్నారు. వీరిద్దరిని అంబేద్కర్ వర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ఏ రాజేంద్రప్రసాద్,స్పోర్ట్స్ డీన్ ప్రొఫెసర్ పీలా సుజాత, పీడీలు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ భాస్కర్ అభినందించారు.

చేయిచేయి కలుపుదాం - కాంగ్రెస్‌ను నడుపుదాం

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తరాంధ్ర జిల్లా ఇన్‌చార్జ్ రాకేష్ రెడ్డి

విశాలాంధ్ర-టెక్కలి : చేయి, చేయి కలుపుదాం - కాంగ్రెస్ ను నడుపుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తరాంధ్ర జిల్లా ఇన్చార్జ్ రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. టెక్కలి లోని తాజ్ రెస్టారెంట్ లో సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన టెక్కలి నియోకవర్గ సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విశాఖరైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ తో సహా విభజన హామీలు ఒక్కటి కూడా అమలు జరపక కేంద్రం చతికిల పడిందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి అప్పులు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. జనవరి 26 నుండి మార్చి నెలాకరు వరకూ భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా ఈనెల 26 నుండి రాష్ట్రంలో ప్రారంభమవుతున్న చేయి, చేయి కలుపుదాం-కాంగ్రెస్‌ను నడుపుదాం కార్యక్రమాన్ని ప్రజలు కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనలో విఫలమయ్యాయని ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. టెక్కలి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని ప్రతి ఇంటిటికీ తీసుకుపోయి కార్యక్రమాన్నివిజయవంతం చేయాలన్నారు. టెక్కలి నియోజకవర్గ ఇన్ చార్జి చింతాడ దిలీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షరాలు బి.సత్యవతి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వరరావు. సంతబొమ్మాళి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోత త మధుసూదన రావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నియోజవర్గ కో-ఆర్డినేషన్ కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిల విధానాన్ని సి.సి.సి రద్దు చేస్తూ వాటి స్థానాల్లో కో-ఆర్డినేషన్ కమిటీలను బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి ప్రకటించారు.టెక్కలి శాసనసభ కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా పేడాడ పరమేశ్వరరావు, కోత మధుసూదన రావు,చింతాడ దిలీప్ పేర్లను సమావేశం ఆమోదంతో ఆయన ప్రటించారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-సోంపేట : మండలం బుషాభద్ర మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగువారి ముఖ్యమైన పండుగలు సంక్రాంతి, భోగి, కనుమ గురించి వివరించారు. సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అలరించారు. సంక్రాంతి పాటలతో, హరిదాసు వేషములతో గొబ్బెమ్మలతో, కోడిపుంజులతో ఆవు, దూడలతో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కామేశ్వరరావు, ప్రతాప్, లత, దివ్య శిరీషలు పాల్గొన్నారు.

పూర్వపు ఎంపీడీవోపై జడ్పీ సీఈవో విచారణ

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: ఎచ్చెర్ల మండల పరిషత్తులో పనిచేసిన పూర్వపు ఎంపీడీవో ఎం పావని పై గతంలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం జడ్పీ సీఈవో ఆర్ వెంకట్రామన్ విచారించారు. వాలంటీర్ల నియామకంలో నిబంధనలు అతిక్రమించడం, మండల పరిషత్ సమావేశంలో మెజారిటీ సభ్యుల తీర్మానాలను నమోదు చేయకపోవడం, ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చే భవనాల నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించడం.. ఈ కారణాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో ఎంపీడీవో పావనిని గతంలో సస్పెన్షన్ చేశారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టును ఎంపీడీవో ఆశ్రయించారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఎంపీడీవో పావనినీ కొత్తూరుకు బదిలీ చేశారు. అయితే గతంలో వచ్చిన ఫిర్యాదులపై తాజాగా జడ్పీ సీఈవో వెంకట రామన్ విచారణ అధికారిగా టెక్కలి డి ఎల్ డి వో అలివేలు మంగమ్మ ఫిర్యాదుదారులను విచారించారు. తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ కు సీఈఓ తెలిపారు. ఈ విచారణలో పూర్వపు ఎంపీడీవో పావనినీ ప్రస్తుత ఇన్చార్జి ఎంపీడీవో కుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలుగా ఉన్న భూ వివాదాలు పరిష్కారమౌతాయి

వైసిపి యువజన నాయకులు చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-ఆమదాలవలస : వందేళ్ల తర్వాత చేపట్టిన ఈ సమగ్ర భూ సర్వే ద్వారా దశాబ్దలగా ఉన్న భూ వివాదాలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఆమదాలవలస మండలం కట్యచార్యుల పేట పంచాయతీలోని హనుమంతపురం బౌండరీ పరిధిలో ఈ సర్వేను పూర్తి చేసి పట్టాలను హక్కుదారులకు బుధవారం గ్రామ సచివాలయంలో చిరంజీవి నాగ్ అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి నాగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ సర్వే చేస్తున్నారన్నారు. డ్రోన్సు రోవర్లు వంటి అత్యాధునిక పరికరాలతో ఈ సర్వేను పూర్తి చేస్తున్నారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎన్ని చంద్రయ్య, సురేష్, రిసర్వే డి టి బాడాన శ్రీనివాస్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సోంపేట బీల భూములపై ఉన్నతస్థాయి అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-సోంపేట : వివాదస్పదమైన సోంపేట బీల భూములను ఉన్నతస్థాయి అధికారుల బృందం పరిశీలించింది. వివిధ శాఖలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులు సుజిత్ బాజ్‌పాయి, స్పెషల్ సెక్రటరీ, చలపతిరావు, జాయింట్ డైరెక్టర్ ఆర్.రాజశేఖర్, రాజా జైపాల్, డి.సౌమ్య, తదితరుల బృందం సోంపేట మండలంలో ఇసకలపాలెం, రుషికుద్ద, రామయ్యపట్నం, తదితర గ్రామాలకు సమీపంలో గల వందలాది ఎకరాల బీల భూములపై సమగ్ర పరిశీలన జరిపారు. గతంలో ఈ భూములను నాగార్జున కనస్ట్రక్షన్ కంపెనీకి థర్మల్ విద్యుత్ కర్మాగారం ఏర్పాటుకు అప్పగించిన విషయం తెల్సిందే. బీలభూములు చిత్తడి నేలలతో కూడినవని, ఏడాది పొడవునా నీటి నిల్వతో పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నాయని అటువంటి భూములను ఎన్‌సిసి కంపెనీకి అప్పగించి విద్యుత్ కర్మాగారం ఏర్పాటు చేయడం సమంజసం కాదని స్థానిక పర్యావరణ పరిరక్షణ సంఘం, మత్స్యకార ఐక్యవేదిక ఉమ్మడి నేతృత్వంలో సుధీర్ఘ పోరాటం జరిగిన విషయం తెల్సిందే. అనంతరం భూములను యధావిధిగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వాటిని కాపాడాలని గ్రీన్ ట్రిబ్యునల్‌ను కూడా ఆశ్రయించడం తెల్సిందే. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న గ్రీన్ ట్రిబ్యునల్ సదరు భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశించింది. అనంతరం సదరు ప్రభుత్వ భూమితో పాటు చుట్టుప్రక్కల వందలాది ఎకరాల ప్రైవేటు భూములను ఎన్‌సిసి కంపెనీ కర్మాగారాల ఏర్పాటు కోసం కొనుగోలు చేసింది. సదరు భూముల్లో పర్యావరణానికి హాని కలిగించని పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు కోరుతూ మళ్లీ ప్రభుత్వాన్ని ఆశ్రయించడంతో ప్రస్తుతం ఉన్నతస్థాయి అధికారుల బృందం ఇక్కడ భూములపై సాధ్యసాధ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి నేరుగా సోంపేట చేరుకోవడం విశేషం. భూముల పరిశీలన అనంతరం సోంపేట రెవెన్యూ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ సంఘం నేతలతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పర్యావరణ సంఘం నాయకులు బీలభూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి, పలాస ఆర్డీఓ, సోంపేట తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నతోడు ఆరవ ఫేజ్ రుణాల పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : జగనన్న తోడు ఆరవ ఫేజ్ రుణాల పంపిణీ, వడ్డీ జమ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు అంబటి నిర్మలా శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. మొత్తం 741 లబ్ధిదారులకు గాను వివిధ బ్యాంకులు ద్వారా 74 లక్షల 10 వేల రూపాయలు, 1120 మంది లబ్ధిదారులకు 177055 రూపాయిలు వడ్డీని వారి ఖాతాల యందు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు ఏఎంసి చైర్మన్ మూకళ్ళ తాతబాబు, ప్రత్యేక అహ్వానితులు అంబటి శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఈ.రఘు, ఏపిఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించకుంటే ఈనెల 20 నుంచి సమ్మె

- నీటి సరఫరా విభాగం కాంట్రాక్ట్ వర్కర్లు.... - జెడ్పీ చైర్మన్‌కు యూనియన్ నాయకుల సమ్మె నోటీసు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : గ్రామీణ నీటి సరఫరా విభాగంలో కాంట్రాక్టు వర్కర్లు గా విధులు నిర్వహిస్తున్న వారికి 2021 ఏప్రిల్ నుంచి జీవితభత్యాలు లేనందు వలన వారి కుటుంబాల పోషణ కష్టంగా మారిందని, వెంటనే వారి బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో ఈనెల 20నుంచి సమ్మె చేస్తామని గ్రామీణ నీటి సరఫరా విభాగం కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చాపర వెంకటరమణ అన్నారు. ఈ మేరకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయా సాయిరాజ్‌కు, జెడ్పీ సీఈవో వెంకట్రామన్‌లకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్టు వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోడంతో గత కొన్నాళ్ళుగా పోరాటాలు చేస్తున్నా స్పందించకపోవ డం దారుణమన్నారు. జిల్లాలో సోంపేట, సీపీడబ్ల్యుఎస్, బొరివంగ, డి.శాసనం, ఉద్దానం ఫేజ్-1, 2, నైరా, ఎచ్చెర్ల, కిల్లిపాలేం, పోలాకి పరిధిలో ఉన్న గ్రామాలకు ఈకార్మికులు నీటి సరఫరా చేస్తున్నారని, అంతంత జీతంతోనే కాలం వెల్లదీస్తున్నారని, అయినప్పటికీ వారికి 24 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ సమస్యపై పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేయదానికి నిర్ణయించామన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను చెల్లించాలని, కార్మికులందరికీ ఆప్‌కాస్‌లో చేర్చాలని, ప్రతీ కార్మికునికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలనే డిమాండ్లతో పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.రాజు, జగదీష్, రాజేశ్వరరావు, శంకర్ బెహరా, శివ తదితరులు పాల్గొన్నారు.

మురళీధర్‌ను సత్కరించిన ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిప్యూటీ గవర్నర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన మారుతీవాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన మురళీధర్ను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు సత్కరించారు. వాకర్స్ క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు దశాబ్దకాలంగా నిర్వహిస్తూ మారుతీ వాకర్స్ క్లబ్ ఎన్నో అవార్డులు అందుకోవడం అభినందనీయమన్నారు. వాకర్స్ డిప్యూటీ గవర్నర్గా మురళీధర్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. పూర్వ డిప్యూటీ గవర్నర్ వైశ్యరాజుభీమరాజు, నాగేశ్వరరావు తదితరులు ధర్మానను కలిసినవారిలో ఉన్నారు.

ప్రారంభానికి నోచుకోని 'శాలివాహన స్పిన్నింగు మిల్లు'

ఉపాధికి దూరమవుతున్న 'చేనేత' కార్మికులు

విశాలాంధ్ర-నరసన్నపేట : దశాబ్దాలు గడుస్తున్నా చేనేత కార్మికుల జీవితాలు ఇంకా చీకట్లోనే మగ్గుతున్నాయి. ఉపాధి కల్పిస్తామని చెప్పిన నేతల మాటలు నేటి వరకూ అమలు కాకపోవటంతో చేనేత కార్మికుల జీవితాలు ఇంకా చీకట్లోనే కొట్టుమిట్టాడు తున్నాయి. కొద్ది రోజుల్లో స్పిన్నింగు మిల్లు తెరుస్తామని చెప్పిన వీవర్స్ అసోసియేషన్ ప్రతినిధుల హామీలు నేడు గాలిలో కలిసి పోవటంతో శ్రీ శాలివాహన పరస్పర సహాయాధార సహకార నూలు మిల్లు ప్రారంభానికి నోచుకోలేదు. వివరాల్లోకి వెళితే..గత 2008వ సంవత్సరంలో నాటి వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వట్టి పార్వతీశం వీవర్స్ అసోసియేషన్ నిధులు సుమారు రూ.50లక్షలతో నూలు మిల్లు నిర్మాణం చేపట్టారు. ఆయన తదనంతరం వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మంచు కృష్ణారావు, ఉపాధ్యక్షులు, వట్టి వెంకట గణేష్ రూ.45లక్షలతో నూలుకు సంబందించిన యంత్రాలను కొనుగోలు చేసి, మిల్లులో ఏర్పాటు చేశారు. అయితే గత సంవత్సరం గుజపూర్ నుండి పత్తి తెచ్చి, నూలు మిల్లులో పత్తి నుండి నూలు దారం ఉత్పత్తి ప్రారంభమయ్యే సమయంలో సబ్ మెయిన్ చిప్ అంతరాయానికి గురి కావటంతో నూలు ఉత్పత్తి ఆగిపోయింది. దీనితో మిల్లుకు తాళం పడిపోవటంతో చేనేత కార్మికుల పరిస్థితి గందరగోళంగా మారిపోయింది. ఈ విషయమై స్పిన్నింగ్ మిల్లు ఉపాధ్యక్షులు, వట్టి వెంకట గణేష్ విశాలాంధ్రతో మాట్లాడుతూ బెంగుళూర్ నుండి సబ్ మెయిన్ చిప్ తీసుకువచ్చి, సంక్రాంతి పండుగ తర్వాత నూలు మిల్లు ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు.

ముఖగుర్తింపు హాజరు పద్ధతికి మినహాయింపు ఇవ్వాలి

ఇ.యు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్టీసీలో హెడ్ ఆఫీసుతో పాటు అన్ని ఆఫీసుల్లోను, డిపో/ యూనిట్లలో పనిచేసే ఉద్యోగులందరికీ ముఖ గుర్తింపు ఆధారంతో హాజరు వేసే పద్ధతి ప్రవేశ పెట్టడం వలన చాలా ఇబ్బందికరంగా ఉందని, ప్రభుత్వంలో ఇతరశాఖలలో పనిచేసే ఉద్యోగులకు, పిటిడి(ఆర్టీసి)లో పనిచేసే సిబ్బంది విధులు నిర్వాహణలో చాలా వ్యత్యాసాలు ఉన్నందున ఆర్టీసి ఉద్యోగులకు ముఖగుర్తింపు ఆదారంతో హాజరు వేసే విదానం నుండి ఆర్టీసి ఉద్యోగులకు మినహాయింపు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని బుధవారం ఆర్టీసి మేనేజింగ డైరెక్టర్ ద్వారకా తిరుమళరావుకు విజ్ఞప్తి చేస్తూ ఆర్టీసి హౌస్‌లో విజ్ఞాపన పత్రం ఇచ్చినట్లు ఏపిపిటిడి(ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు వై.వి.రావు, రాష్ట్రప్రధానకార్యదర్శి పలిశెట్టి దామోదరరావులు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్టీసీ(పిటిడి)ఉద్యోగులు విధులలో 24గంటలు పనిచేస్తుంటారని తెలిపారు. అలాగే చాలామంది ఆర్టీసి సిబ్బంది వద్ద హేండ్ రైడ్ పోన్లు లేవని, ఉన్నవారిలో కూడా కొంతమందికి ఇలాంటి టెక్నాలజీ ఎలా వినియోగించాలో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసిలో ఇప్పటికి పనిచేసే ఆఫీసర్లు, సూపర్ వైజర్లు, క్లరికల్ సిబ్బంది కి ఇప్పటికే వారికి పనిగంటలు అంటూ ఏమి లేకుండా డ్యూటీలకు వచ్చేక ఎప్పుడు పనిముగించుకొని ఇంటికి వెళ్తున్నారో తెలియని పరిస్థితులలో పనిచేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో ముఖగుర్తింపు హాజరువలన పదినిముషాలు సమయానికే గైర్హాజరుకు,సెలవుగాను పరిగనించేటప్పుడు చట్టప్రకారం చేయాల్సిన పనిగంటలు దాటి ఎందుకు పనిచేయాలన్న చర్చ ఉద్యోగులలో వ్యతిరేకత వస్తుందన్నారు. కావున పిటిడి(ఆర్టీసి)ఉద్యోగుల పనిపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముఖగుర్తింపు హాజరునుండి మినహాయింపు ఇవ్వాలని, ఇ.యు ప్రధానకార్యదర్శి పలిశెట్టి దామోదరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈవిషయం పై పిటిడి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవ పరిస్థితులపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

నేడే గడప గడపకు 100వ రోజు జయప్రదం చేయాలి

జెడ్పీటిసి డా.ధర్మాన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారంతో 100వ రోజుకు చేరుకుంటుం దని పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య తెలిపారు. మధ్యాహ్నం 3.30గంటలకు జలుమూరు మండలం, చల్లవానిపేట గ్రామంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ హాజరవుతారని అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో ఎంపిపిలు, జెడ్పీటిసిలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరక్టర్లు, పంచాయితీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని డా.చైతన్య కోరారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : అద్భుతమైన సీరియల్స్, సూపర్‌హిట్ కార్యక్రమాలు, సినిమాలతో ఆకట్టుకునే జీ తెలుగులో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుందన్నారు. టీవీ స్టార్స్ లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి, శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారని, అంతేకాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్ లు ఉన్నాయన్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. రెండో భాగం జనవరి 15న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుందని, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయన్నారు. ప్రేక్షకుల్లానే, ఆమె కూడా టీవీ స్టార్స్ పర్ఫార్మెన్స్‌లు వీక్షించారని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్ ను రెండు టీమ్లుగా విభజించారని, ఈ రెండు టీమ్లకు హరిత, అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారన్నారు. ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ఫార్మెన్సు, ఆటలు, కుండ పగులగొట్టడం, సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలుతో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదని తెలిపారు.

ఘనంగా కబడ్డీ వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని రావికంటిపేటలో జగనన్న సంక్రాంతి సంబరాలలో భాగంగా ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలు, జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి సుందరరావు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ పండగ వాతావరణం లో ఇటువంటి గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం మంచి తరుణమని,అటువంటి వేదికను నిర్వహించిన చింతాడ రవికుమార్ ను అభినందించారు. కబడ్డీ పోటీలకు అరవై టీంలు పాల్గొనగా వాలీబాల్ కు ముప్పై రెండు టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ పోటీలకు గాను గొల్లపేట, శివరాంపురం టీంలు తలపడగా శివరాంపురం గెలుపొందింది. నిమ్మతొర్లువాడ చాపురం టీంలు తలపడగా చాపురం టీంలు లీగ్ పోటీల్లో గెలుపొందాయి. వాలీబాల్ పోటీలకు గాను పాత్రునివలస, స్టేడియం ఏ టీం,బలగ రావికంటిపేట టీంలు పాల్గొనగా బలగ, స్టేడియం టీంలు లీగుల్లో గెలుపొందాయి. ఈ క్రీడలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి క్రీడాభిమానులతో పాటు ప్రేక్షకులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో రిఫరీలు యం తిరుపతి రావు, ఆర్ లక్ష్మునాయ్డు, యన్ రమేష్,యస్ నీలయ్య,పి పావని, పి తవిటమ్మ తోపాటు వెయ్యిమందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

సత్తా చాటిన పెద్దసాన విద్యార్థులు

విశాలాంధ్ర-టెక్కలి : తైక్వాండో సౌత్ ఇండియా ఛాంపియన్షిప్ లో టెక్కలి మండలం పెద్దసాన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రధానోపాధ్యాయులు టి.అబ్దుల్ స్వామి తెలియజేశారు. జనవరి 6,7,8 తేదీల్లో తెలంగాణలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న రాజాని ఢిల్లీశ్వరి 33-35 కేజీల విభాగంలో బంగారు పతాకాన్ని సాధించగా, బొడ్డేపల్లి మాధురి 35-37 కేజీల విభాగంలో రజిత పథకాన్ని సాధించిందని తెలిపారు, పెద్దసాన ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పాండవుల జగదీశ్వరరావు సీనియర్స్ 74-80 కేజీల విభాగంలో పాల్గొని వెండి పతాకాన్ని సాధించారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. విద్యార్థులు సౌత్ జోన్ నేషనల్ ప్రతిభ కనబరచాలని వారికి కొంత మొత్తంగా టి.అప్పలస్వామి, బి. పాపారావు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారని,తమ పాఠశాలకు అంతటి గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులపై ప్రశంసలు కురిపిస్తూ పాఠశాల సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు. విజయానికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు జగదీశ్వరరావును పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు టి.అప్పలస్వామి, పాపారావు, చంద్రశేఖరుదు, పట్టాభి, శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, భారతి, జయసుధ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మా విజయానికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు ఒక వంతు అయితే మా విజయానికి మేము వెళ్లి రావడానికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు మరొక వంతుగా మా విజయానికి కారణం అయ్యారని ఢిల్లీశ్వరి, జోషిక మరియు మాధురి ఉపాధ్యాయుల పట్ల మిక్కిలి గౌరవ వందనాలు తెలియజేశారు.

ఆపోటాకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి

విశాలాంధ్ర-కవిటీ : రికగ్నిజేషన్ ఆఫ్ సర్వీసెస్ అసోసియేషన్స్(రోసా)నిబంధనలలో మినహాయింపు నిచ్చి ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపాటా)కు ప్రభుత్వ గుర్తింపు కల్పించాలని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్ బరాడో, బృందావన్ దొలై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చేందుకు విడుదలైన జీవో నెంబరు 264 ఉత్తర్వులో నిర్దేశించిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు ఇవ్వాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో గల ఏకైక ఒడియా లింగ్విస్టిక్ మైనార్టి ఉపాధ్యాయ సంఘం ఆపాటా ఒడియా విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు చిత్త సుద్ధితో కృషి చేస్తుందాని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ గుర్తింపు గల సంఘాలతోనే ప్రభుత్వం తరఫున నిర్వహించే సమావేశంలో పాల్గొనేందుకు అవకాశం ఉందాని మా లాంటి ప్రభుత్వ గుర్తింపు లేని సంఘాలకు అవకాశం లేనందున మా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లెందుకు అవకాశం లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు.కావున రోసా నిబంధనలలో లింగ్విస్టిక్ మైనార్టి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చేందుకు తగిన వెసులుబాటు కల్పించినట్లయితె ఒడియా ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలు నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ఐతమ్‌కు బంగారు పతకాలు

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ ద్వితీయ ఏడాది చదువుతున్న బిర్లంగి రాజశేఖర్ కు, బిటెక్ ఐటి ఫైనల్ ఇయర్ చదువుతున్న కె.వినోద్ కుమార్ కు వెయిట్ లిఫ్టింగ్ పోటీలో బంగారు పతకాలు వచ్చినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిఎంఆర్ఐటి రాజాంలో జెఎన్టియు కాకినాడ నిర్వహించిన ఇంటర్ కాలేజ్ వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 55 కేజీల విభాగంలో రాజశేఖర్‌కు, 86కేజీల విభాగంలో కె.వినోద్‌కుమార్‌కు ఈ పథకాలు వచ్చాయని డైరెక్టర్ పేర్కొన్నారు. ఇద్దరు ఐతమ్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు సాధించడంపై డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, డాక్టర్ పి.మురలీధర్, పిడిలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె. తేజశ్వరి, కోచ్ వెంకటేష్‌లు అభినందించారు.

డెమొక్రటిక్ అసోసియేషన్ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్(డిఎపిజిడబ్ల్యుయస్ఇ 69/21) వార్షిక కేలండర్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన రెడ్డి మానసపుత్రిక సచివాలయ వ్యవస్థ అయితే ఆ సిబ్బందిని కన్నబిడ్డల్లా చూస్తుంది ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలు అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగుతుందని ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాటు ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి సనపల నర్సింహులు, సీనియర్ జర్నలిస్ట్ కొంక్యాన వేణుగోపాల్ పాల్గొన్నారు. అలాగే ఆ యూనియన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడు గురుగుబెల్లి కిరణ్ కుమార్ మరియు కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ప్రజలకు చేరువయ్యిందని. అన్ని సేవలు అందించడంలో ఎటువంటి అలసట చెందమని అన్నారు. అలాగే సిబ్బంది హక్కులకు భంగం ఏ రూపేణా కలిగిన మా యూనియన్ చూస్తూ ఊరుకోదని పోరాటం చేసైనా హక్కులు సాధించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జి సాగర్, టి గడ్డిన్నాయుడు, పోలన్ కుమార్, సాయికిరణ్, రాము, దిలీప్ కుమార్ తదితర సచివాలయ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన 'శ్రీ త్యాగరాజ' ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక కొత్తవీధిలో బుధవారం సద్గురు శ్రీ త్యాగరాజ స్వామివారి 176వ ఆరాధనోత్సవాలు శ్రీ శారదా సంగీతాలయం ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. శ్రీశారదా సంగీతాలయం, నిర్వాహకులు, పొన్నాన లక్ష్మీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దక్షిణాది సన్నాయి మేళం కళాకారులతో సంగీత ఆలయం విద్యార్థులు శ్రీ త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని పట్టుకొని ఊరేగింపు చేశారు. ప్రతీ ఏటా నిర్వహించే ఈకార్యక్రమంలో సంగీత ఆలయం విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థుల తల్లితండ్రులకు రంగోలి పోటీలు నిర్వహించారు. హరిదాసులు, భోగి మంటలు, చిన్నారులు గాలిపటాలు ఎగురవేయుట వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బిందు మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండలంలోని జగతిపూడి వెంకట రమణమ్మ విజ్ఞాన భారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రధానఉపాధ్యాయులు ఢిల్లీశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ వేషాధారణలో పాల్గొన్నారు. బాలికలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ముఖ్యంగా హరిదాసులు హరినామ జపం ఆలపించారు.విద్యార్థులు గాలిపటాలు ఎగురవేశారు. భోగి మంటలు వేసి భోగి ప్రాముఖ్యత తెలియజేశారు.ఈ సందర్భంగా ఢిల్లేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు నైతిక విద్యను అలవర్చుకోవాలని అలాగే సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వివేకానంద జీవితం ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ భావన నారాయణమూర్తి మాట్లాడుతూ భోగి గొప్పదనం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాత పూడి వెంకటరమణ,కరస్పాండెంట్ తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. భారతీయ విద్యాకేంద్రం వారి ఆర్ష విజ్ఞాన భారతి కవిటి కొత్తూరు పాఠశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిద వేశాధారణ లో భాగంగా రైతులు, హరిదాసు, బుడబుక్కల్, గంగిరెద్దులు వేశాలు వేశారు.ఈ కార్యక్రమనికి అధ్యక్షులుగా పాఠశాల కరెస్పాండంట్ డాక్టర్ పూడి రామారావు వ్యవహరించారు. గంతి శ్రీనివాస్ భోగి మంటలు ప్రారంభం చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థులు కోలాటం ప్రదర్శన అందరికి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానచర్య ఎం అనిల్, ఉపాధ్యాయ సిబ్బంది శిరీష, పాపారావు, లచ్చయ్య, సరిత, లోలక్ష్మి, కృష్ణ కుమార్, ఝాన్సీ, జ్యోతి, మాదికమ్మా , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలిలో : సరుబుజ్జిలి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ వెంకట సాయి విద్య సంస్థలలో సంక్రాతి సంబరాలు మిన్నంటాయి. పిల్లలు ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో దర్శనమిచ్చారు. పొద్దున్నే ముగ్గులతో ప్రారంభమయిన సంబరాలు అనంతరం బోగిమంట ఏర్పాటు చేశారు. సాయంత్రం సంగమయ్య పూజతో ముగించారు. ప్రిన్సిపాల్ బెండి పురుషోత్తం పిల్లందరికి సంక్రాతి పండగ విశేషాలు తెలియచేశారు. చైర్మన్ కూన జగన్నాధం పిల్లలందరూ ఐక్యతగా ఉండాలని, మన సంస్కృతీ సంప్రదాయాలను మరిచిపో రాదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ సంక్రాతి పండగ అధికారికంగా జరిపించినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో ముందస్తు పండగ వేడుకలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు ముందుగానే జరపడంతో కళాశాల విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. కళాశాలలో భోగి మంట వెలిగించి ఆనందంగా గడిపారు. నూతన సంవత్సరంలో వచ్చే అతిపెద్ద పండగ సంక్రాంతి అందరికీ శుభం చేకూర్చాలని అధ్యాపకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ పాటలకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దుగ్గివలస రాంప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు ధనుంజయ రావు చిన్నారావు లైబ్రేరియన్ రామారావు కృష్ణమూర్తి రమేష్ సాహూ వినోద్ రాజు శ్రీనివాసరావు విజయ సంగీత అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో : సంక్రాంతి అంటేనే సందడి అటువంటి సంస్కృతి సంప్రదాయం ఉటిపడేలా సంక్రాంతి సంబరాలు సందడికి శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం), శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లు వేదికగా నిలిచాయి. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాలు అందరి చేత ఔరా అనిపించాయి. ప్యాంటు, షర్టులతో టక్, టైలతో టిప్‌టాప్‌గా కనిపించే అధ్యాపకులు ఇంజనీరింగ్ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. గ్రామీణ వాతావరణం కనిపించేలా సెట్‌లనువేసి ఇంజనీరింగ్ విద్యార్థులు సృజనాత్మకతను చాటారు. గోమాతను అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారికి దండం పెట్టు అంటూ ప్రదర్శన నిర్వహించారు. గొబ్బిలతో అందంగా అలంకరించారు. పాశ్చాత్య పోకడలతో తెలుగు సంస్కృతి పండగలను మరిచిపోతున్న నేటితరం యువత పదికాలాలపాటు మనసులో పదిలంగా ఉంచుకునేలా సంక్రాంతి సంబరాలలో సందడి చేశారు. విద్యార్థినులు వేసిన రంగురంగుల రంగోలీలతో క్యాంపస్లు కలకలలాడాయి.

విద్యార్థులు స్వయంగా పొంగలి తయారుచేసి అందరి నోటిని తీపి చేశారు. గేయాలను ఆలపించి గుర్తు చేశారు. మట్టి కుండలపై అందమైన బొమ్మలను గీసి కళాత్మకతను చాటారు. ఇసుక బస్తా పట్టుకుని పరిగెత్తడం, తగ్గా ఆఫ్ వార్ తదితర ఆటల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందడి చూసి రెండు మూడు రోజులే ముందుగానే సంక్రాంతి పండుగ వచ్చిందా..అనిపించింది శివాని లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా రిజిస్ట్రార్ కే.మన్మధరావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, యాజమాన్య ప్రతినిధులు పీ దుర్గాప్రసాదరాజు, దుప్పల వెంకటరావు పాల్గొన్నారు. శ్రీవేంకటేశ్వరలో డైరక్టర్ డాక్టర్ బుడుమూరు శ్రీరామమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ఎస్ సి వి రమణ మూర్తి నాయుడు ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు..



పలాసలో : మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, భోగి మంటలు, బోగి పళ్లు, సాంప్రదాయ వస్త్రాధారణ, హరిదాసు, డూడూ బసవన్న వేషాలు, తప్పెటగుళ్లు, కోలాటం జానపద నృత్య ప్రదర్శన అందరిన్ని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన సాంప్రదాయ పండుగలను ఈ విధంగా పాఠశాలలో నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలవారు వాటిని కొనసాగించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు, సిబ్బంది కొయ్యల శ్రీనివాసరావు, శివప్రసాద్, యామిని, కిశోర్, భీమశంకర్, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మీబాయిలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : మండలం డోకులపాడు ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం పాఠశాల అభివృద్ధి చైర్మన్ మోహనరావు, సర్పంచ్ వడ్డి సరిత, ఎంపిటిసి భాగ్యలక్ష్మీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు ఇంటి వద్దే చదువుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళావతి, ఢిల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో : పట్టణంలోని పలు పాఠశాలల్లో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గీతాంజలి స్కూల్‌లో కరస్పాండెంట్, ఆర్.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, కె.వి.శివప్రసాద్ ఆధ్వర్యంలో, శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ కరస్పాండెంట్, వెలమల భాస్కరరావు, డైరక్టర్లు, బోర రామారావు, పీస లక్ష్మీ, తర్రా రామకృష్ణ ఆధ్వర్యంలో, మినర్వా స్కూల్‌లో కరస్పాండెంట్, కిరణ్‌చంద్ పట్నాయిక్ ఆధ్వర్యంలో, సత్యవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, జె.కృష్ణంరాజు ఆధ్వర్యంలో, రవీంద్ర భారతి పాఠశాలలో ప్రిన్సిపాల్, ధర్మాన వాసుదేవరావు ఆధ్వర్యంలో, ఈదులవలస మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, ప్రిన్సిపాల్, పైడి ప్రవీణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

అరసవల్లిలో : స్థానిక అరసవల్లి రోడ్‌లో ఉన్న 'శర్వాణి విద్యాలయ'లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శర్వాణి సంస్థల అధినేత అంధవరపు సూరిబాబుగారు మాట్లా దుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యభగవానుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశించిన పర్వదినం మకర సంక్రాంతి అని, ఈ పవిత్రదినము నుండే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని, మన చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ సంక్రాంతి అని, ప్రతి ఒక్కరిలో దైవభీతి పోయి దైవప్రీతి పెరగాలని, భీతి పోయి ప్రీతిని పెంపొందించే తెలుగు సాంప్రదాయం ఈ మకర సంక్రాంతి అని, కొత్త పంటను చేతికందించే రైతన్నల పంటల పండగ ఈ సంక్రాంతి అని, మన వంశవృక్షానికి కారణమైన వ్యక్తులను తలచుకొని, స్మరిస్తూ వారి పేరుతో పుణ్యకార్యాలను చేసి తరిస్తూ మన పూర్వీకుల ఋణం తీర్చుకొనే సత్సాంప్రదాయంలో భాగమే ఈ పండగని అన్నారు. ఈ సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులు పతంగులను ఉత్సాహంగా ఎగురవేయుట, ముత్యాల ముగ్గులు, ముగ్గులు మధ్య గంగిరెద్దుల సందడి, హరిదాసు వేషధారణ, విద్యార్థులచే ప్రదర్శించిన అనేక నృత్యప్రదర్శనలు, సాంప్రదాయబద్ధమైన దుస్తుల అలంకరణ అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టెస్ డాఎఎ కె. రేఖ, సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉర్రూతలూగించిన మృదంగ విన్యాసం

విశాలాంధ్ర-సోంపేట : ప్రఖ్యాతి గాంచిన మృదంగ విధ్వాంసుడు పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావుచే సోంపేటలో నిర్వహించిన మృదంగ విన్యాసాలు ప్రేక్షకులను ఎంతగానో ఉర్రూతలూగించాయి. స్థానిక ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు తండ్రి నిమ్మన పురుషోత్తం భాగవతార్ సంగీత సంస్మరణ సభ సంస్కారభారతి విద్యాసంస్థల ఆవరణలో మంగళవారం రాత్రి కనుల పండువగా జరిగింది. ప్రపంచ ప్రఖ్యాత మృదంగ విద్వాంసునిగా సర్వత్రా కీర్తించబడుతున్న ఎల్లా వెంకటేశ్వరరావు ఇక్కడి కార్యక్రమానికి హాజరు కావడం విశేషం. ఆయన సారధ్యంలో నిర్వహించిన కచేరిలో మృదంగం విన్యాసాలు సంగీత ప్రియులను ఎంతగానో ఓలలాడించాయి. కచేరి ఆధ్యంతం ప్రేక్షకులను కట్టి పడేసింది. ఆయన మృదంగానికి తోడుగా ప్రపంచ ప్రఖ్యాత మెండోలిన్ విధ్వాంసులు చెన్నైకు చెందిన యు.రాజేష్ ప్రదర్శన మరింత హైలైట్‌గా నిలిచింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సోంపేటతో పాటు ఉద్దానం ప్రాంతంలో సంగీత కార్యక్రమాల ద్వారా విశేష కీర్తిని ఆర్జించిన నిమ్మన పురుషోత్తం ఎంతో మంది కళాకారులకు స్ఫూర్తి అని కొనియాడారు. ఆయన సంస్మరణ సందర్భంగా ఇటువంటి ప్రఖ్యాత సంగీత కార్యక్రమం నిర్వహించి ప్రపంచ ప్రఖ్యాత కళాకారులను గౌరవించి సన్మానించడం ఎంతో అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, పిరియా సాయిరాజ్, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్మన్ ఉలాల భారతిదివ్య, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, నర్తు రామారావు, మామిడి శ్రీకాంత్, తడక జోగారావు, తదితరులు హాజరయ్యారు. సంగీత కళాకారులను, మంత్రి ధర్మాన ప్రసాదరావును నిర్వాహకులు డాక్టర్ నిమ్మనదాసు, లీలారాణి దంపతులు ఘనంగా సన్మానించారు. వ్యాఖ్యతగా ఎన్ని దేవరాజు వ్యవహరించారు.

రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ పలు కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని కుసుమలపాడు గ్రామానికి చెందిన సతివాడ రాములు పెరాలిసిస్ వ్యాధితో బాధపడుతుండగా ఆయనకు రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ బుధవారం పరామర్శించారు. అనంతరం యంబరాం గ్రామానికి చెందిన కిలారి రామారావు,లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన బర్ల దాలమ్మలు ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరమర్శించి తన ప్రగడ సంతాపం తెలిపారు.కార్యక్రమంలో మండల వైసీపీ నాయుకులు,కార్యకర్తలు కిలారి వెంకటరమణ, జడ్పిటిసి కిలారి త్రినాధులు, బుక్క చంద్రరరావు, బుక్క శ్రీనివాసరావు, అర్జునరావు,గెదేల లీలాద్రి, శ్రీనివాసరావు, కళ్యాణ దాలెప్పడు, ముద్దాడ రఘుపతి, ఫకీరు, కోటిపల్లి జగన్నాధులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రచ్చబండ నిర్మాణం

విశాలాంధ్ర-జలుమూరు : సూర్యనారాయణ దంపతుల జ్ఞాపకార్థం మూరు మండలం పంచాయతీ సత్యవతి జోనంకి గంగాధరపేట సర్పంచ్ గ్రామంలో స్థానిక గురుగుబిల్లి రవణమ్మ, రమణ కుటుంబ సభ్యులు సుమారు రూ. రెండున్నర లక్షల ఖర్చు చేసి రచ్చబండ నిర్మాణం చేపట్టారు. గ్రామస్తులు అన్నివిధాల దైవ కార్యక్రమాలు సమావేశాలు ఏర్పరచు కొనేందుకు వీలుగా దీనిని నిర్మించారు. ఆయనకు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం నిర్మించిన రచ్చబండకు వైయస్ జగన్మోహన్ రెడ్డిపై అభిమానతో ఆ పార్టీ రంగులు వేయడం. అందరికీ ఆశ్చర్యం కలిగించింది.

ఐతమ్' అధ్యాపకునకు 'డాక్టరేట్'

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న దమర సింగు అప్పారావుకు ఆంధ్రా యూనివర్శిటీ పిహెచ్డి పట్టాను మంజూరు చేసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 'యస్పరిమెంటల్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మేరేజింగ్ స్టీల్ మెటల్ డిపోజిషన్ యూజింగ్ డైరెక్ట్ మెటల్ లేజర్ సింటెరింగ్' అనే అంశంపై డాక్టర్ ఎం.వి. జగన్నాధరాజు మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనకు ఎయు ఈ పిహెచ్డి పట్టాను జారీ చేసిందన్నారు.

డాక్టర్ దమర సింగు అప్పారావు కు ఎయు పిహెచ్డి పట్టా ఇవ్వడంపై డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆర్ అండ్ డి డాక్టర్ కె.బి.మధుసాహు, డీన్ డాక్టర్ డి. ఆజాద్, మెకానికల్ హెచ్ఒడి డాక్టర్ డి. శ్రీరాములు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.